మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# బిఆర్ఎస్ సెక్యులర్ ప్రభుత్వం

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



హజ్‌హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు7 ప్రభాతవార్త:** తమది సెక్యులర్ ప్రభుత్వం అని సమాజం లోని అన్ని వర్గాల వారిని సమానంగా చూస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మైనార్టీల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. శనివారం ఆయన మౌలాలిగుట్ట సమీపంలో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హజ్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో హౌస్ నిర్మాణానికి గత 6 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నామని, అది నేటితో తీరిందని అన్నారు. భవిష్యత్‌లో రాయచూరు, గుల్బర్గా నుండి మహబూబ్‌నగర్ హౌస్‌కి వచ్చి ఇక్కడ నుండి హజ్‌కు వెళ్లే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంటలో ఎయిర్ పోర్టుకు వెళ్లేలా సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడ నుండి ప్రధాన రహదారి వరకు రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఈద్గా సైతం పక్కన ఉందని, ఇక్కడే సుమారు 700 ల వరకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఉన్నాయని, ఏనుగొండ, అప్పన్నపల్లి మాదిరిగానే మౌలాలి గుట్టను సైతం ఒక మంచి ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దీనివల్ల భూముల విలువలు పెరుగుతాయని, హజ్‌హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత గజం స్థలం నుండి 10నుండి 20 వేల వరకు పెరుగుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో మైనార్టీ పాఠశాలలను,కళాశాలను తెచ్చామని ప్రస్తుతమున్న ఇంటర్ కళాశాలను వచ్చే సంవత్సరం నాటికి డిగ్రీ కళాశాల స్థాయి పెంచుతామని తెలిపారు. నాణ్యమైన విధానాన్ని ఇస్తే సమాజంలో నాణ్యమైన పౌరులు వస్తారని 100 సంవత్సరాలలో లక్ష రూపాయలు ఖర్చుచేసి ఒక్క మైనార్టీ స్కూలు తీసుకురాలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు తీసుకువచ్చామని తెలిపారు. 30 లక్షల రూపాయల వ్యయంతో మసీదుల నిర్మాణాన్ని చేపట్టామని, ఈద్గాకు50లక్షలు ఇచ్చామని, ప్రతి మజీదుకు మరమ్మతు చేయించామని తెలిపారు. 30 మంది మైనార్టీలకు గృహలక్ష్మి కింద గృహాలు ఇచ్చామని, అదేవిధంగా 35 మందికి జెఎన్‌టియు కళాశాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా గాంధీ తరహాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌజ్ హస్ అధ్యక్షులు మహ్మద్ అలీ, ఎంఐఎం అధ్యక్షులు అబ్దుల్ హాజి, వక్ఫ్ కమిటి ప్రొటెక్షన్ అధ్యక్షులు అంవార్ పాషా, షాషాబ్‌గుట్ట దర్గా అబ్దుల్ రజాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పదవుల కోసం కాదు..

# నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారా..!

### -ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, అక్టోబర్7 ప్రభావార్త:** పదవుల కోసం ఏ నాడు పాకులాడలేదని, కేవలం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు సేవ చేసేందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఆహ్వానం మేరకు విచ్చేసిన శనివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం వెంకటయ్యగౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, కానీ నేను ప్రజలకు చేయాలనుకున్న లక్ష్యం నేరవేరడం లేదని, నాకు పదవులు వచ్చాయి తప్ప పదవులతో నేను పేద ప్రజలకు ఎలాంటి సేవలు చేయలేకపోతున్నాననే ఆవేదనతో పార్టీ మారనని, కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగులు సంవత్సరాల తరబడి చదివిన చదువులు వృథా అవుతున్నాయే తప్ప వారికి ఉద్యోగాలు రావడం లేదన్నారు. గడిచిన9సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇయ్యలేని స్థితిలో ఉండి ప్రజలకు ఏం చేయలేకపోయానన్నారు. నియోజకవర్గానికి తాగునీరు తీసుకొచ్చానని, ప్రభుత్వం ఎని ్న హామీలు ఇచ్చిన ఏ ఒక్కటి నేరవేర్చకపోవడం బాధకరమన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారథ్యంలో కల్వకుర్తిని నడిపించేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్ యాదవ్, వెంకటయ్యయాదవ్, చంద్రమోహన్‌రెడ్డి, ఎర్ర శ్రీను, జోగయ్య, రాజశేఖర్, రమేష్, తిరుపతి,రాజు,శంకర్‌నాయక్, రామకృష్ణ, పురుషోత్తం, హరికిషన్‌నాయక్,రమేష్‌గౌడ్, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్పవరం

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు7 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం టౌన్ పరిధిలోని లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. 10వ వార్డుకు చెందిన ఎండి ఆరిఫ్‌కు (చికిత్స) నిమిత్తం60 వేల చెక్కును అందజేశారు. 22వ వార్డుకు చెందిన కె.త్రివేణికి రూ. 26వేల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, రాష్ట్ర వినియోగదారుల చైర్మన్ గట్టు తిమ్మప్ప, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు,రిజ్వాన్, బొట్టు శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# పెరిగిన సాగు, పంటల విస్తీర్ణం

● నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుండి 70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి గోదాములను పెంచాం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

● జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి వ్యవసాయ గోదాం ప్రారంభం



వ్యవసాయ గోదాం ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ అనుకూల విధానాల వల్ల రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగి, పంటల విస్తీర్ణం పెరిగిందని దీనివల్ల వ్యవసాయం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వ్యవసాయ గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గోదాముల నిల్వ సామర్థ్యం కేవలం లక్షల మెట్రిక్ టన్నులు ఉండిందని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామర్థ్యాన్ని 70 లక్షల మెట్రిక్ టన్నులకు తీసుకువెళ్లామని తెలిపారు.మార్కెటింగ్, వేర్‌హౌసింగ్ కార్పోరేషన్లతో పాటు సహకార సంఘాలు బలోపేతం అయినందున రాష్ట్రంలో సహకార సంఘాల ద్వారా సైతం గోదాముల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని, ఇందుకు నాబార్డు తక్కువ వడ్డీకి రుణాలను మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగానే జడ్చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ గోదాం నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీనివల్ల ఈ ప్రాంత రైతులకు, వారు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యాన్ని మరింత పెంచనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయాన్ని మరింత బలోపేతంచేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, డిసిసిబి అధ్యక్షులు నిజాంపాషా, జడ్చర్ల పిఎసిఎస్ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ అధ్యక్షులు వాల్యానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు జంగయ్య, మున్సిపల్ చైర్మన్ దోరెపల్లి లక్ష్మి కౌన్సిలర్లు లత, నవనీత, సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్లలో కృష్ణమ్మ పరవళ్లు

● కృష్ణ జలాలతో రైతన్న పాదాలు కడుగుతా... ● నేటి ప్రగతి నివేదిక సభను విజయవంతం చేద్దాం!
● రేపు అచ్చంపేటకు కేటీఆర్ రాక ● ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** నల్లమల్ల అటవీ ప్రాంతంలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కిస్తూ కృష్ణ జలాలతో రైతు సోదరులు పాదాలు కడిగి అచ్చంపేట ప్రజల రుణం తీర్చుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతానని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అచ్చంపేట పట్టణంలో సోమవారం నిర్వహించే ప్రగతి నివేధిక సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతు కుటుంబం నుంచి ఎన్నో కష్టాలను అనుభవించి రైతు బాధ తెలిసిన రైతు బిడ్డ కావడంతో అచ్చంపేట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృష్ణ జలాలను పారించేందుకు దీక్ష భూని ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకున్నారని, ఆ కృష్ణ జలాలతో ఈ ప్రాంత రైతుల పాదాలు కడుగుతానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి గుంటకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి సాగునీటికి కొదవ లేకుండా రైతన్న సాగు చేసిన పంటలను నష్ట పోకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతు ప్రభుత్వంగా కేసీఆర్ ప్రభుత్వం సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. అచ్చంపేటలో ఉమా మహేశ్వర ప్రాజెక్టు పైపులైన్‌ను ప్రారంభించి అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అచ్చంపేట ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని, ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతుంటే అడ్డుకునేందుకు కుట్రలు, కుతంత్రాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. బల్మూర్ మండల కేంద్రంలో 2,3 టీఎంసీల నీటి సామర్థ్యం నిలువ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాంబాబునాయక్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ నియామక పత్రాలు

**అచ్చంపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** అచ్చంపేట డివిజన్ పరిధిలో పనిచేస్తున్న 34 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన సందర్భంగా వారికి శనివారం అచ్చంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో చేపడుతున్న సేవలను గుర్తించి వారిని రెగ్యులరైజ్ చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు పెద్దపీట వేస్తూ వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించకుండా సమయ పాలన పాటించి తన విధి నిర్వహణను నిర్వర్తిస్తే గ్రామాలు అభివృద్ధి దశలో ముందుకు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



నియామక పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# మహిళా అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం

● మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి
● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



గృహలక్ష్మి ప్రొసిడ్సింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్7 ప్రభాతవార్త:** మహిళా అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నారని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బిజినపల్లి మం డల కేంద్రంలోని ఆర్.ఆర్ మినీ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి కొనసాగిస్తున్న కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి 108 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం దేశానికే ఆదర్శమని, మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రాష్ట్రం లోని మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమా లను మహిళలు ఉపయోగించుకొని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.



మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

మహిళల రక్షణ కోసం షీ టీం,గర్భిణీ స్త్రీ,చిన్నారుల ఆరోగ్య కోసం ఆరోగ్య లక్ష్మి పథకం, బాలింతలకు న్యూట్రిషన్, చిన్నారులకు కేసీఆర్ కిట్ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. పేదల సొంతింటి కల నేరవేర్చిన మహానుభావుడు సీఎం కేసీఆర్...

**లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసిడింగ్స్ అందజేత:** పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు సీఎం కేసీఆర్ డబ్బుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల లబ్ధిదారులకు మంజూరైన గృహలక్ష్మి ప్రొసిడింగ్స్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంపద పెంచి పేదలకు పంచడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. గత పాలకుల హయాంలో గ్రామాలకు రూ.లక్ష నిధులు తేవాలంటే సాధ్యమయ్యేది కాదని, కేసీఆర్ సీఎం అయ్యాక ఆసరా పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, దళితబంధు, బీసీబంధు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఇలాంటి పథకాలు కొనసాగాలన్న, మరింత మందికి అందాలన్న మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. అలాగే సీఎం కేసీఆం ్కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

● విద్యార్థులతో రాజకీయం చేయడం సరికాదు
● ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అవెజ్ మహ్మద్



సమావేశంలో మాట్లాడుతున్న అవేజ్ అహ్మద్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మొహ్మద్ అవేజ్ అహ్మద్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ర్యాలీలో మైనర్ విద్యార్థులతో రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ర్యాలీ నిర్వహించడం సరికాదన్నారు. విద్యార్థులతో రాజకీయాలు ఏంది అది ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్ అహ్మద్ ఫైరయ్యారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినతర్వాత విద్యా వ్యవస్థ సర్వనాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజులు, రియాంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, పాలమూరు యూనివర్సిటీలో రెగ్యులర్ అధ్యాపకులు లేరని అలాంటివి ఆలోచించకుండా మీ రాజకీయ స్వార్థానికి విద్యార్థులను రోడ్లపైకి తీసుకురావడం సరికాదని అన్నారు. చిన్న పిల్లలను రోడ్డుపైకి తీసుకురావడానికి ఎవరు అనుమతించారని అధికారులను ప్రశ్నించారు. డీఈఓ అనుమతి ఇచ్చారా లేదా ఇంటర్మీడియట్ విద్యాధికారి అనుమతి ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. దీనికి అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. విద్యార్థులను రాజకీయ స్వార్థం కోసం ఉపయోగించే ఆలోచనకన్నా విద్యారంగ సమస్యలను పరిష్కరించే ఆలోచన వస్తే బాగుంటుందని మంత్రికి సూచించారు. సమావేశంలో ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీరామ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సల్మాన్, నాయకులు అమెర్ సొహైల్, ఇమ్రాన్, గౌస్, శివ, మల్లేష్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉప్పల వెంకటేష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావును మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటింటికి మంచినీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్పోరేషన్‌కు వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేష్‌ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తిర్మణి నిర్మల శ్రీశైలంగౌడ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోపాల్‌నాయక్, నాయకులు వెంకట్ తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిక్షాటన



భిక్షాటన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్07 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శనివారం కల్వకుర్తి పట్టణంలో వంట కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. పెంచిన జీతం 16 నెలలుగా ఇవ్వడం లేదని, 9, 10వ తరగతులకు సంబంధించిన బిల్లులు సంవత్సరం దాటిన ఇప్పటి వరకు ప్రభుత్వానికి 10 రోజుల నుంచి నిరసన తెలియజేస్తున్నప్పటికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ సంవత్సరానికి2 జతల కాటన్ దుస్తులతో పాటు బేషరతుగా ప్రభుత్వమే వడ్డీ లేని బ్యాంకుల్లో రుణాలు అందించాలన్నారు. ఉద్యోగ భద్రత, పెంచిన జీతం వెంటనే చెల్లించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, శాంతమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులుఆంజనేయులు, నిర్మల,లక్ష్మి, భారతమ్మ,అన్నపూర్ణ, కమలమ్మ ఉన్నారు.

## ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె



**కల్వకుర్తి, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన శిబిరంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్, మధ్యాహ్న భోజన కార్మికులకు పనికి తగిన వేతనం రూ.18వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనం లేని పనులు కూడా ఆశా వర్కర్లతో చేయిస్తున్నారని, భవిష్యత్తులో చేయమని వారు హెచ్చరించారు. బీఎల్ఓ విధులతో పాటు ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు అహర్నిశలు పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రిలే దీక్షల్లో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, శాంతమ్మ,రేణుక,రఫికసుల్తానా,సునిత, జహేదా,చంద్రమ్మ, శైలజ, మంజుల, హుస్సేనమ్మ, సరోజ, సుభద్ర, మంజుల వెంకటమ్మలు పాల్గొన్నారు.

## 9 నుండి మన్యంకొండ వీరభద్రస్వామి ఉత్సవాలు ప్రారంభం

- రుద్రాభిషేకం పూజతో ఉత్సవాలకు శ్రీకారం
- అగ్నిగుండానికి ఏర్పాట్లు పూర్తి





**దేవరకద్ర,అక్టోబరు 07 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వీరభద్రస్వామి ఉత్సవాలు ఈ నెల 9 ను ండి ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వస్వామి క్షేత్ర పాలకుడైన వీరభ్రద్రస్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో బాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్సవాలకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో ఉత్సవాల రోజు రుద్రాభిషేకం పూజా కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అదే రోజు బిందెసేవ,నందికోళ్ల సేవ కార్యక్రమాలను కూడ నిర్వహించనున్నారు. 10న తెల్లవారు జామున ఉత్సవాల ప్రధానఘట్టమైన స్వామి వారి అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.వివిద ప్రాంతాలనుండి వచ్చే భక్తులు అగ్ని గుండంలో నడచి తమ భక్తిని చాటుకొంటారు.కావున స్వామి వారి ఉత్సవాల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రుతు కావాలని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు కోరారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ



**ధరూర్, అక్టోబరు7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ప్రియతమ నాయకుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాను సారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దసరా కానుకగా ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ తెలంగాణ ఆడపడుచులకు అందిస్తున్న కానుక అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న నాయకుడు కెసిఆర్ అన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కానీ అదేవిధంగా కళ్యాణలక్ష్మిగాని మహిళలకు అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు కెసిఆర్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రెమ్మ, ఉపసర్పంచ్ వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వసంత, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, చిన్న నరసింహులుగౌడ్, రంగారెడ్డి, నర్సింహులు, రాముడు, లక్ష్మన్న, చిన్న రంగన్నగౌడ్,దౌలన్న,బాలు, తిమ్మప్ప, సురేష్, రంగస్వామి, ఆలమ్ వీరన్న, కృష్ణ, వీరస్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే

**పానుగల్, అక్టోబర్7, ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో పాటు పూర్తయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేయడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాము యాదవ్ తెలిపారు.మండల ప్రజా ప్రతినిధులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనిఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావాలి

### -దళిత బంధు దళితులకు భరోసా : ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



యాదవ సోదరులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**అచ్చంపేట, అక్టోబర్07,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం యాదవుల అభ్యున్నతి కోసం సబ్సిడీ గొర్రెల పంపిణీ చేస్తున్నది యాదవులు... రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావడానికేనని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం పదర మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన యాదవులకు 2వ విడత గొర్రెల పంపిణీ 12 యూనిట్ల లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో యాదవుల సామాజిక వర్గాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గొర్రెల ద్వారా యాదవులు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు గ్రామాలాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. రైతన్నలకు వ్యవసాయ పొలాల్లో అనివార్య కారణాల వల్ల మృతి చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడానికి రైతు భీమా పథకాన్ని ప్రవేశ పెట్టి రైతన్నలకు భరోసా కల్పించిందని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా మండల పరిధిలోని మారడుగు గ్రామానికి చెందిన ఈశ్వరయ్యకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన కారును ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, జెడ్పీటీసీ రాంబాబునాయక్, మండల పార్టీ అధ్యక్షులు జగపతియాదవ్, వైస్ ఎంపీపీ అరుణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోళి శ్రీను, ఉపాధ్యక్షులు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# మహిళల ఆత్మగౌరవమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### -మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం -ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ



మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, అక్టోబర్07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించి మహిళలకు ప్రాధినిత్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో గాంధీనగర్, వాసవీనగర్, తిలక్‌నగర్, కళ్యాణ్‌నగర్ కాలనీల్లోని మహిళలకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకు తెలంగాణ యాస, భాష, సాంస్కృతి, సంప్రదాయాలతో కూడిన విజయదశమి సంబురాల్లో బతుకమ్మ ఆట పాటలతో పల్లెలన్ని సందడితో మహిళలు, యువకులు ఉత్సాహాలతో సంబురాలను నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. దసరా ఉత్సవాల్లో ఆడపడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చీరలను అందించి మహిళలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. బతుకమ్మ చీరల పంపిణీకి కల్వకుర్తి మండలానికి చెందిన మహిళలు హాజరయ్యారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు బావండ్ల మంజుల మధు, వై.భోజిరెడ్డి, నూనె యాదమ్మ శ్రీనివాస్, నాగేష్, రాజు, ఆర్పీలు పూర్ణిమ, మాధవి, కన్యాకుమారి, ఫాతిమా, పద్మ, శారద, మౌనిక, రమ, మహిళలు తదితరులు ఉన్నారు.

# అగ్రకులాల కంచుకోటలను బద్దలు కొడుదాం..!

### -పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకుందాం : బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్‌గౌడ్



మాట్లాడుతున్న బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్‌గౌడ్

**కల్వకుర్తి, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళ బిల్లుల్లో ఓబీసీ కోటా కేటాయించాలని బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంగూరు గేటు వద్ద వైబీ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 11న నిర్వహించే బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, అన్ని కుల సంఘాలు, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉదయపురి డిక్లరేషన్‌లో భాగంగా ప్రతి పార్లమెంట్‌లో 2 బీసీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైన ఆలోచించి 50 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈబీసీ రిజర్వేషన్ ద్వారా కానిస్టేబుల్ నియామకాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీలకు 27శాతం నుంచి 50శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే రాబోవు ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఏ పార్టీ బీసీ ముఖ్యమంత్రిని ప్రకటిస్తుందో, చట్ట సభల్లో 50 శాతం సీట్లు ఇస్తుందో ఆ పార్టీకే బీసీల మద్దతు దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రవిద్యార్థి సంఘంఅధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంసాగర్, బీసీ సంఘం నాయకులు అనిల్‌గౌడ్, శివప్రసాద్, మల్లేశ్వర్, పాండుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, రమేష్‌బాబు, కస్తూరి శ్రీనివాస్, శ్రీకాంత్‌యాదవ్, రాకేష్, సుమంత్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవం పెంచడమే కేసీఆర్ లక్ష్యం



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**వంగూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రత్యేక లక్ష్యాన్ని ఎంచుకున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిజాల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం వంగూరు మండల కేంద్రంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్, సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్, ఎంపీటీసీ రమేష్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకే బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ వారికి పుట్టింటి పట్టుచీర కానుకగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆడబిడ్డలకు పుట్టింటి వారు అందించే చీర, సారెను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర మహిళలను తన ఆడపడుచులుగా భావించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరలను అందించి వారికి బాసటగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో తాగునీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిన సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలను అందించి తాగునీరు అందిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కుడుముల సురేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్మద జనార్ధన్, మాజీ సర్పంచ్ గణేష్‌రావు, నాయకులు రాజారంగారావు, రఫి, పంచాయతీ కార్యదర్శి హజిబాబా తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ఓ దివాళాకోరు ప్రభుత్వం

- కుటుంబ పాలనకే పరిమితమైన తెలంగాణ సీఎం
- రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- భూత్పూర్‌లో ఆశవర్కర్ల సమ్మెలో డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్



భూత్పూర్‌లో ఆశవర్కర్ల సమ్మెలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్

**భూత్పూర్, అక్టోబర్7, ప్రభాతవార్త:** లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ దివాళా తీసిందని,సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కుటుంబ పాలనకే పరిమితమయ్యారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ఆరోపించారు.శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాపై చేపట్టిన నిరసన ప్రదర్శన,విద్యుత్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా హాజరైన జీఎంఆర్ అనంతరం తమకు ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని కొరుతూ గడిచిన 13రోజులుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెల్పుతూ సమ్మెలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ తమకు జీతాలు పెంచాలని రాష్ట్రంలో అశవర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు ఇతర శాఖల తాత్కాలిక ఉద్యోగులు చేస్తున్న సమ్మెలు,ధర్నాలు సీఎం కేసీఆర్‌కు పట్టవని, ఆశవర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు,ఉద్యోగుల సమస్యలను తమ రాష్ట్ర అధినేత రేవంత్‌రెడ్డితో చర్చించి తమ ఎన్నికల మానిఫెస్టోలో ఉంచేందుకు ప్రయత్నిస్తానని,కాంగ్రెస్ అధికారం చేపట్టాక సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఆశావర్కర్లు తమ ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సేవలందించారని,ఇలాంటి ఆశ వర్కర్ల కనీస డిమాండ్లను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ మాట్లాడగా,కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్, హరియానాయక్,లక్ష్మయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

# 38వ రోజు ఇంటింటి ప్రచారంలో గొంగళ్ల రంజిత్‌కుమార్



**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 07 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలో 38వ రోజు తెలుగుపేట, ఒంటెలపేట కాలనీలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి



**ధరూర్, అక్టోబరు07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వాలకు రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయం ప్రకారం రాష్ట్రంలోని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఆడపడుచులకు దసరా ముందర పండగ జరుపుకునే బతుకమ్మ కానుకగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా బండ్ల జ్యోతి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌ను గ్రామ యువతకు అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని సీఎం కెసిఆర్ యువతకు క్రీడా ప్రాంగణం ఉండాలని దేశంతో గ్రామీణ ప్రాంతంలోని ప్రతి క్రీడాకారుడు కూడా జాతీయ స్థాయిలో ప్రదర్శించాలని క్రీడాకారులకు కెసిఆర్ కిట్ ద్వారా అన్ని రకాల క్రీడా పరికరాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని తెలియజేశారు. కార్యక్రమంలో ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పరుష, మండల యూత్ ప్రెసిడెంట్ పురుషోత్తంరెడ్డి, నాయకులు రాధ, రాధమ్మ, గ్రామ నాయకులు నాగన్న, గోవింద్, శ్రీనివాస్‌రెడ్డి, కుర్వ మల్లన్న, తెలుగు చిన్న గోవిందు, తెలుగు లక్ష్మన్న, బండ్ల విజయ సింహారెడ్డి, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం



**భూత్పూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** అచల భారత కాంగ్రెస్ కార్య నిర్వహక అధ్యక్షుడు రాహుల్‌గాంధీని ప్రధాని నరేంద్రమోడీ రావణాసురునితో పోల్చుతూ అసభ్య, అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తూ బీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం భూత్పూర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. భూత్పూర్ 44వ జాతీయ రహదారి కూడలిలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రధానికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోడీ డౌన్..డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్య క్షుడు జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై భూత్పూర్ కూడలిలో ప్రసంగించారు. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ తమ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో పేరిట కన్యాకుమారీ నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించి దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, రైతులు,యువత కలిసి వారికి స్ఫూర్తిని నింపి అందరి మన్నల్ని పొందారని, ఇది ఓర్వలేని ప్రధాని మోడీ తమ జాతీయ నేత రాహుల్‌గాంధీని కించపరిచే విధంగా మాట్లాడారని ఇది కాంగ్రెస్ ఎన్నడూ సహించదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డిశ్రీనివాస్‌రెడ్డి,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,ప్రధానకార్యదర్శి లిక్కివిజయ్‌గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, రాజు, హరియా నాయక్, సంజీవరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, లక్ష్మయ్య,అన్వర్,ఫసియోద్దిన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



పార్టీలో చేరిన నాయకులతో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీ అనురాధ

**అచ్చంపేట, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** పదర మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి నల్లమల్ల ముద్దుబిడ్డ చిక్కుడు వంశీకృష్ణ గెలుపుకు పనిచేస్తామని వారు పేర్కొన్నారు. వలస వాదుల పాలనలో అచ్చంపేట నియోజకవర్గం నష్టపోయిందని, ఈ గడ్డ నుంచి వలస వాదులను తరిమే వరకు నిద్రపోమని, స్థానిక నాయకులందరు కూడా కష్టపడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మరికొన్ని రోజుల్లో పదర మండలంలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## సీఎస్ శాంతకుమారిని కలిసిన ఉప్పల వెంకటేష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శనివారం ఆమె చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్‌గా సీఎంగా ఉన్న ఇంటింటికి మంచినీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్పోరేషన్‌కు వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేష్ నియమితులైనందుకు సీఎస్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎస్‌ను కలిసిన వారిలో ఎంపీపీ తిర్మణి నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోపాల్‌నాయక్, నాయకులు వెంకట్ తదితరులు ఉన్నారు.

## ఉచ్చులో చిక్కిన కొండచిలువ

**పానుగల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాందాపూర్ గ్రామ శివారులో ఉన్న ఈరన్న చెరువు వద్ద కొందరు వ్యక్తుల కొరకు ఏర్పాటుచేసిన ఓ ఉచ్చులో పెద్ద కొండచిలువ చిక్కుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది రోజువారీగా మాందాపురం గ్రామానికి చెందిన రైతు గొబ్బూరు రాజు వ్యవసాయ పనికి నిమిత్తం పొలం పనులకు వెళుతుంటే చెరువు సమీపానికి రాగానే వలలో పెద్ద కొండచిలను చూసి భయానికి గురైన రాజు పక్కనే ఉన్న చంద్రశేఖర్‌కి సమాచారం ఇవ్వగా.చంద్రశేఖర్ వనపర్తి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులకు కృష్ణ సాగర్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు వెంటనే కృష్ణ సాగర్ వనపర్తి నుంచి వారి బృందంతో కలిసి మాందాపురం గ్రామానికి చేరుకొని ఉచ్చులో చిక్కుకున్న 10 పది ఫీట్ల పొడవు 12 కేజీల పెద్ద కొండచిలువను పైకి లాగారు. అనంతరం కొండచిలువకు చుట్టుకున్న ఉచ్చుతీగలను తొలగించి కొండచిలువ పామును ప్రాణాలతో కాపాడారు.అనంతరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాల కిష్టమ్మ సూచన మేరకు సురక్షితమైన అడవి ప్రాంతంలో వదిలివేస్తానని కృష్ణ సాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు దేవేంద్రం గోపాల్ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.



వలలో చిక్కుకున్న కొండచిలువను కాపాడిన స్నేక్ సొసైటీ సభ్యులు గ్రామస్తులు

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

-16 మందిపై బైండోవర్ కేసుల నమోదు -జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్



దాడుల్లో నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్7 ప్రభావార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశాలతో జిల్లాలోని నాగర్‌కర్నూల్, తెల్కపల్లి, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ సర్కిల్ పరిధిల్లోని పలు మండలాల్లోని గ్రామాల్లో శనివారం గుడుంబా స్థావరాలపై అకస్మికంగా దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు. తమ సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 2680 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారని, 48 లీటర్ల నాటుసారా, 6 లీటర్ల అక్రమ మద్యం, 960 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకొని3వాహనాలను సీజ్ చేసి 13 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు సర్కిల్ పరిదిలో 50మంది ఎక్సైజ్ అధికారులతో పాటు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్ పేర్కొన్నారు.

## కొత్త పంచయతీ భవన నిర్మాణనికి భూమిపూజ చేసిన ఎంపిపి



**ఇటిక్యాల, అక్టోబరు 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాసనూల్ గ్రామ పంచాయతీకి కొత్త భవనం నిర్మించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అందుకుగాను శనివారం శాసనూల్ గ్రామంలో కొత్త పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ మల్లన్నతో కలిసి భూమిపూజ చేశారు. ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందని భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని సంబంధిత అధికారికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు, ఉప సర్పంచ్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి కౌసల్య, గ్రామ నాయకులు బాబు రెడ్డి, ఈదన్న, పెద్ద లక్ష్మన్న, కృష్ణ, మద్దిలేటి, శ్రీను, బీసన్న, పెద్దరాజు, మోషన్న పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డి

### మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్

**వనపర్తి క్రైం, అక్టోబర్7, ప్రభాతవార్త:** వనపర్తి నియోజవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిట శ్రీధర్ అన్నారు. శనివారం వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థుల ఒరియంటేషన్,నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు.అందులో భాగంగా అనేక రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలతో పాటు మా బడి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు.మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తిని విద్యాపర్తిగా మార్చడంలో ఇప్పటికే సఫలీకృతుడయ్యాడని కొనియాడారు.వనపర్తిలో మెడికల్ కళాశాల ఏర్పాటు ఇంజనీరింగ్, ఫిషరీస్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణానికి రూ.22 నిధులను మంజూరు చేసిన ఘనత నిరంజన్ రెడ్డిదన్నారు.విద్యార్థుల జీవితానికి దిశా,దశ నిర్ణయించేది విద్యనేనని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వసతులను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల పంపిణిలో పాత్రికేయులకు అన్యాయం

- అన్యాయం జరిగిన పాత్రికేయులకు వచ్చేలా కృషి చేస్తాం
- తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ నేత లక్కాకుల సతీష్ కుమార్

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్7, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పత్రికలో పని చేస్తూ ఉద్యమానికి సహకరించిన సీనియర్ పాత్రికేయులకు ఇండ్ల స్థలాల పంపిణిలో తీవ్ర అన్యాయం జరిగిందని వనపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,తెలంగాణ ఉద్యమ కారుడు లక్కాకుల సతీష్ కుమార్ ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే పాత్రికేయుల పై కక్ష సాధింపు చర్యలు తగదన్నారు.త్వరలో వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డితో పాత్రికేయుల ఇండ్ల స్థలాల పై చర్చించి,పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## కేతేపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ

**పానగల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ సర్పంచ్ అనిత,ఎంపీటీసీ శ్యామల,పంచాయతీ కార్యదర్శి హారితి పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు విజయ దశమి కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయుడు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య,జిఎమ్ఎస్ బుక్ కిపర్లు పద్మ,డబ్బ వెంకటయ్య,రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు



మైనార్టీ కమ్యూనిటీ భవనానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ రాములు

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 7 ప్రభావార్త:** మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. శనివారం కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో ముస్లిం మైనార్టీల కమ్యూనిటీ భవనానికి రూ.5లక్షల నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి ఎంపీ రాములు కమ్యూనిటీ భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మైనార్టీల అభివృద్ధికి షాదిముబారక్,రంజాన్ తోఫా, మైనార్టీ బంధు, మహిళలకు కుట్టు మిషన్లతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న జిల్లా పరిషత్ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, లింగసానిపల్లి ఎంపీటీసి సునిత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మోడీ పథకాలే దేశానికి ఆదర్శం...

- బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా



పార్టీలో చేరిన నాయకులతో శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, అక్టోబర్7 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రజలు అభివృద్ధి చెందుతూ ఆ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గంలోని సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ భీమా సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆలోచించి బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకొని రావడానికి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనలో ప్రతి పౌరుడు అవస్థలు పడుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారని, కల్వకుంట్ల కుటుంబం మాత్రం గద్దెనెక్కి కోట్ల రూ॥లకు అందాలం వేస్తూ వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా ఉద్యమ కారులను నిర్లక్ష్యం చేస్తూ అవమానపరుస్తూ ఉద్యమ ద్రోహులకు పట్టం కట్టడంతో నిరుత్సాహానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఒంటెద్దు పోకడతో ఉన్న ఎమ్మెల్యే గువ్వల వైఖరి తట్టుకోలేక అచ్చంపేట అభివృద్ధి నాశనం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపిలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు వర్ధం సురేష్, శ్యాం సుందర్,బోరం సతీష్,కార్యక్రమంలో వరికుప్పల ఆంజనేయులు, హామీద్, బాలకృష్ణయాదవ్, ఆంజనేయులు, బాలరాజు తదితరులు ఉన్నారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాంత్ భీమా**

వంగూరు మండలం తిర్మలగిరి గ్రామానికి చెందిన బీజేపీ దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల వెంకటయ్య తిరుమలగిరి గ్రామంలో జరిగిన దాడిలో గాయపడి హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని ఆరేంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీకాంత్ భీమా, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ భీమా మాట్లాడుతూ వెంకటయ్యపై అత్యాయత్నం దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో వంగూరు మండల అధ్యక్షులు కానపురం భాస్కర్, నాయకులు జాజుల సురేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ సేవలు

-కేసీజీఎఫ్ విశ్వనాథం నాగేష్



సమావేశానికి హజరైన అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్7 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో ఉన్న ప్రతి పౌరుడికి వాసవీక్లబ్ సేవలను అందించి అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ సేవలకు గుర్తింపు తెచ్చేలా పనిచేస్తున్నారని కేసీజీఎఫ్ విశ్వనాథం నాగేష్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని వాసవీక్లబ్ భవన్‌లో ఇరువెంటి శ్రీదేవి రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరువెంటి బృందావనం రీజియన్ కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేసీజీఎఫ్ విశ్వనాథం నాగేష్, సీనియర్ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఇంటర్నేషనల్ డైరెక్టర కల్వ హరికృష్ణలు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పల్లెకు వాసవీక్లబ్ సేవలను విస్తృతంగా అందించాలని కోరారు. వాసవీక్లబ్ ద్వారా నిర్వహించే వైద్య సేవలు, ప్రజా సేవా కార్యక్రమాలు మారు మూల గ్రామాల్లో జీవిస్తున్న ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. సమావేశానికి హజరైన అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ అబ్జర్వర్ గడ్డంపల్లి శ్రీనివాస్, ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ కలిమిచెర్ల రమేష్, రీజియన్ సెక్రటరి జూలూరి సత్యనారాయణ, డిస్ట్రిక్ అధికారులు నీలా లింగం, కలిమిచెర్ల గోపాల్, కలిమిచెర్ల స్వాతి, దాచేపల్లి మనోహర్, జోన్ చైర్మన్ పోలే విజయ్‌కుమార్, కల్వకుర్తి వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీ లక్ష్మి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ లక్ష్మి ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి లక్ష్మి అశోక్, వంగూరు జోన్ చైర్మన్ మలిపెద్ది శ్రీనివాసులు, వాస అరుణ్‌కుమార్, చారకొండ మండల అధ్యక్షులు పావని కరుణాకర్,ప్రధాన కార్యదర్శులుకాసం జ్యోతి కరుణాకర్, వెల్దండ వాసవీ క్లబ్ అధ్యక్షులు సక్కుబాయి పాండు, అమ్రాబాద్ జోన్ చైర్మన్ కామిశెట్టి శ్రీనివాస్, అధ్యక్షులు కామిశెట్టి కవిత, వీరబొమ్ము కృష్ణ కిశోర్ ఉన్నారు.

# అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి
- టిఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

**కోయిల్‌కొండ, అక్టోబరు7 ప్రభాతవార్త:** అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని కొత్లాబాద్, మల్లాపూర్, సూరారం, ఇబ్రహీంనగర్, కోయిల్‌కొండ, ఖాజాపూర్, కేశవాపూర్, వెంకటాపూర్ తదితర గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పూజ చేశారు. మరికొన్ని గ్రామాలలో అభివృద్ధి భవనాలను ప్రారంభించారు. అనంతరం మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గాన్ని పార్టీలకతీతంగా ఎంతో అభివృద్ధి చేశా అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా కోయిల్‌కొండ మండలానికి త్వరలోనే సాగునీరు తెచ్చి బీడు భూములన్నింటికి సాగు భూములుగా మారుస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, నారాయణపేట నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి, మండల జడ్పీటిసి సభ్యులు విజయభాస్కర్‌రెడ్డి, పిపి శశికళ భీంరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, మండల సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బి. కృష్ణ మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఖాజీపూర్ సర్పంచ్ కల్పన బచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజావర్ధన్‌రెడ్డి, సూరారం సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఇబ్రహీంనగర్ సర్పంచ్ మడుగు రాములు, ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, కేశవాపూర్ సర్పంచ్ బత్తుల మొగులయ్య పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ గెలుపు కోసం పని చేయాలి

**రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ క్షమాపణలు చెప్పాలి : జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు కేశవరావు డిమాండ్**



బీఎస్పీ పార్టీ సమావేశంలో రైతు భరోసా గోడపోస్టర్లు విడుదల చేసిన నాయకులు

**ఇటిక్యాల, అక్టోబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ డ్యూటీలో ఉన్న గన్‌మెన్‌ను చెంపదెబ్బ కొట్టిన ఘటనలో వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో నీటిజెండా ఎగురవేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్తలు పని చేయాలని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కేశవరావు సూచించారు. శనివారం మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ మండల స్థాయి బూతులు కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు మాట్లాడుతూ ఈనెల 18న మానవపాడు మండల కేంద్రంలో జరిగే రైతు భరోసా సభను విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన గోడ పోస్టర్లు విడుదల చేశారు. సమావేశంలో అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తిరుపాల్, ప్రధాన కార్యదర్శి రవిచందర్, మండల పార్టీ అధ్యక్షులు యువరాజు, బూత్‌కమిటి అధ్యక్షు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు



**మక్తల్, అక్టోబరు7 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ బి. అంబదాస్ అధ్యక్షతన లయన్స్ సేవ భవనంలో డయాబెటిక్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వెంకటేష్ ల్యాబ్ టెక్నిషియన్ డయాబెటిక్ పరీక్షలు చేయగా క్యాంప్‌లో 100 మందికి పైగా పరీక్షలు చేయగా 60 మందికి పైగా మధుమేహం వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు. వ్యాధికి సంబంధించి ఆహారపు అలవాట్లు తీసుకోవాల్సిన మందులు, తగు జాగ్రత్తలు పాటించాలని రోగులకు సూచించారు. కార్యక్రమంలో లయన్స్ అడిషనల్ క్యాబినెట్ ట్రెజరర్ రూరల్ ఇంఛార్జి లయన్ రవికుమార్, కార్యదర్శి లయన్ వాదిరాజ్, కోశాదికారి లయన్ అంజన్ ప్రసాద్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ శ్రీనివాసులు, యాలాల వీరేశం, రాజుల ఆశిరెడ్డి, డివి చారి,లయన్ నరెందర్‌చారి, లయన్ నాగరాజు, లయన్ సిద్దలింగప్ప, లయన్ శరణప్ప, లయన్ సత్యాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మామిళ్ల పృథ్వీరాజ్, కట్ట వెంకటేష్ పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్లు తయారు చేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి



లే అవుట్ ప్రాంతాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 7 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అక్రమంగా లే అవుట్లు తయారు చేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని శనివారం నారాయణపేటలోని లే అవుట్ ప్రాంతాలను తనిఖీ చేశారు. లే అవుట్ నిబంధనల ప్రకారం వెంచర్లు వేయాలని లేని పక్షంలో తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తహసిల్దార్ రాణాప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభానికి ముస్తాబైన 30 పడకల ఆసుపత్రి



**ఉప్పునుంతల, అక్టోబరు7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రేపు ఉప్పునుంతలకు రానున్నట్లు మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు మేడమోని శ్రీనివాసులు తెలిపారు. 3 కోట్లతో నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని నేడు బిఆర్ఎస్ కార్యనిర్వహణశాఖ, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. మంత్రితో పాటు అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు,నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు, జిల్లా అధికారులు, జిల్లా వైద్యాధికారులు హాజరవుతున్నందున మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులుఅధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## శివాలయం నిర్మాణానికి భూమిపూజ



శివాలయం నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన దృశ్యం

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 7 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో శివాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యేకు కౌన్సిలర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. త్వరగా శివాలయం పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్ మురళి, నరహరి, శ్రీనివాసులు, నరహరిగౌడ్, శ్రీను, అనిత కబీర్దాస్, మున్సిపల్ కో ఆప్షన్ టి.శివమ్మ గోవిందు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు,ఉపాధ్యక్షులు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, నాగులుయాదవ్, రంజిత్, భగీరథ, వంశీ, హోటల్ పరిష, చిన్న, వీరేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల బిసిసెల్ అధ్యక్షునిగా తిరుపతయ్యగౌడ్



**ఉప్పునుంతల, అక్టోబరు7 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షునిగా మడ్డి తిరుపతయ్యగౌడ్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన స్థానిక కమిటీల నియామకంలో అందరి ఆమోదం మేరకు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. వంశీకృష్ణ, తిరు పతయ్యగౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షుడిగా ఎన్నిక చేస్తూ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల బిసి సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన మడ్డి తిరుపతయ్యగౌడ్ మాట్లాడుతూ నాపై పార్టీ ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో బిసిల ఐక్యతను ఏకతా టిగా తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. వంశీకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,పార్టీ నాయకులు తిప్పర్తి నర సింహారెడ్డి, వేముల నరసింహారావులతో పాటు పార్టీ కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



పీఎం మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 07 ప్రభాతవార్త:** దేశంలో ప్రజల ఆదరణ పొందిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధిపై బిజెపి పార్టీ నాయకుల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన ర్యాలీ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరిత ఆధ్వర్యంలో జడ్పీ క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండ్‌లోని వైఎస్ఆర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ చౌరస్తాలో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవినీతి పరులకు అండగా నిలిచిందని, రాహుల్‌గాంధి నిర్వహించిన భారత్ జోడో యాత్ర అనంతరం ప్రజలలో ఆదరణ రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి పెరుగుతుండడంతో బిజెపి నాయకులకు వణుకు పుడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్,పట్టణ అధ్యక్షుడుఇసాక్, పాతపాలెం శ్రీనివాస్‌గౌడ్, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, కౌసర్‌బేగ్, బిఆర్ ఇమ్మానుయేల్, కొండపల్లి రాఘవేంద్రరెడ్డి, పాల్వాయి భాస్కర్‌రెడ్డి, రఫీ, గుర్రంగడ్డ కురుమన్న,ఇలియాస్, గార్లపాడు మల్లేష్, గొర్లఖాన్‌దొడ్డి వీరేష్,ఆలూరు రవి, ఆంజేయులు, అన్వర్, జనార్ధన్, భీమన్న, శ్రీను యాదవ్,వెంకట్రాములు,ఎర్రవల్లికృష్ణ, కుర్వపల్లి నరసింహులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని 10వ వార్డులో గుజ్జుల బాలస్వామి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విజయోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపారు.స్థానిక నాయకులతో మృతుని కుటుంబంకు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సరిత సమక్షంలో పార్టీలో చేరిన దృశ్యం

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు7 ప్రభాతవార్త:** గట్టు మండల పరిధిలోని గొర్లకాన్‌దొడ్డి, ఆలూర్, గట్టు గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గొర్లకాన్‌దొడ్డి, ఆలూరు, గట్టు గ్రామాల నుంచి పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ యార్డు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గట్టు కృష్ణమూర్తి, గట్టుసత్య నారాయణ, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గొర్లకాన్‌దొడ్డి ఉపసర్పంచ్ నరసింహులు,తిమ్మప్ప, ఆలూరురవి, భీమన్న, గట్టు నరసింహులు, తిమ్మప్ప,మీసాలఆంజనేయులు, గంగబోతి మల్లేష్, జనార్ధన్, ఆనంద్‌గౌడ్, జమ్మిచేడు వెంకటేష్, గోవిందు, గిరిని నరసింహులు, కృష్ణ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**భూత్పూర్, అక్టోబర్7, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రు.5లక్షల విలువ చేసే రెండు చెక్కులను శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఇరువురు లబ్దిదారులకు అందజేశారు.భూత్పూర్ మున్సిపాలిటీకి చెందిన మండి నాగలక్ష్మికి రూ.2లక్షల చెక్కు,అన్నాసాగర్‌కు చెందిన మన్యపురెడ్డికి రూ.3లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆల అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,జిల్లామత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు టి మురళీధర్‌గౌడ్,మూస బాలస్వామి,గడ్డం ప్రేమ్,గడ్డం రాములు,బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య,బజార్ శ్రీశైలం.బజార్ పరుశురాం,మండి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



నాగసానిపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

**శ్రీరంగాపురం మండలం,అక్టోబర్7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగసానిపల్లి,నాగరాల గ్రామాలలో శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగింది.నాగసానిపల్లి గ్రామం నుంచి శ్రీరంగాపురం వరకు ఒక కోటి 30 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన,నాగరాల రెండవ సెంటర్ నుంచి మూడవ సెంటర్ వరకు ఒక కోటి 25 లక్షల వ్యయంతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది.మంత్రికి నాగరాల గ్రామంలో గ్రామస్తులు గులాబీ రంగు దుస్తులు ధరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథకాలు నచ్చే ప్రతిపక్షాల నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ లోకి వస్తున్నారని,దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని, గ్రామాల అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.గాయత్రి వృథ్వీరాజ్,వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి,సర్పంచులు ఆంజనేయులు నాయుడు,వినిలరాణి కుర్మయ్య, నిర్మల రాధాకృష్ణ,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్, కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్,పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ నాయుడు,కో ఆప్షన్ సభ్యులు ఎండి ఆరిఫ్, ఉపసర్పంచ్‌లు చీర్ల శివసాగర్,చంద్రయుడు,సుజాతరాజు,ఆయా గ్రామల బిఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ గౌడ్,మల్లయ్య,అస్కానీ వెంకటస్వామి, బిఆర్ఎస్ నాయకులు నరేష్ నాయుడు,గుంటి వెంకటేష్ సాగర్,ఎండి షఫీ, సంపత్‌నాయుడు,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అమరచింత పూర్వ వైభవానికి అఖిలపక్షం ఉద్యమం



అమరచింత జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో అఖిలపక్ష పార్టీల సమావేశం

**అమరచింత, అక్టోబర్ 7,ప్రభాతవార్త:** అమరచింత నియోజకవర్గ కేంద్రం గా ఉన్న రాజకీయ స్వలాభం కోసం అమరచింతను నియోజకవర్గము నుండి తొలగించారని అమరచింత అఖిలపక్షం నాయకులు కే రాజన్న, అయుక్కన్,విజయ రాములు,జిఎస్ గోపి, అబ్రహం,ప్రభుదాస్ అన్నారు.శనివారం రాత్రి బెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో అఖిలపక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ,మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆత్మకూర్ ను రెవిన్యూ డివిజన్ తో పాటు ఆత్మకూరును నియోజకవర్గముగా చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు.గతంలో అమరచింత నియోజకవర్గ అభ్యర్థిగా కొత్తకోట దయాకర్ రెడ్డి,స్వర్ణ సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారని అలాంటి అమరచింతను పట్టించుకోకుంగా ఆత్మకూర్ కు పూర్వ వైభవం తెస్తానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చెప్పడం వల్ల అమరచింత మండల ప్రజలు తీవ్ర మనోవేదనకు గురుయ్యారని వారన్నారు. అమరచింత ను నియోజకవర్గ కేంద్రముగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధమవుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అజయ్,వెంకటేష్, బుచ్చిరెడ్డి,ప్రకాష్, విష్ణు, భాస్కర్,సామేలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**ధరూర్,అక్టోబరు07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వాలకు రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయం ప్రకారం రాష్ట్రంలోని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఆడపడుచులకు దసరా ముందర పండగ జరుపుకునే బతుకమ్మ కానుకగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా బండ్ల జ్యోతి కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌ను గ్రామ యువతకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పరుష, మండల యూత్ ప్రెసిడెంట్ పురుషోత్తంరెడ్డి, నాయకులు రాధ, రాధమ్మ, గ్రామ నాయకులు నాగన్న, గోవింద్, శ్రీనివాస్‌రెడ్డి, కుర్వ మల్లన్న, తెలుగు చిన్న గోవిందు, తెలుగు లక్ష్మన్న, బండ్ల విజయ సింహారెడ్డి, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలి



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

**అమరచింత,అక్టోబర్7,ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గృహలక్ష్మి పథకం హారులైన లబ్దిదారులను ఎంపిక చేయకుండా అనహరులను ఎంపిక చేయడానికి వ్యతిరేకిస్తూ శనివారం లబ్దిదారులతో కలిసి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషషనర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మెరువ రాజు,బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బిజెపి జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు గృహ లక్ష్మి పథకం ఇవ్వాలని నిబంధనలు ఉన్న టిఆర్ఎస్ నాయకులు ఏకపక్షంగా అనహరులను ఎంపిక చేసి నిజమైన అర్హతు ఉన్నావారిని మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వారం రోజులుగా పట్టణంలో ఇండ్లు లేని పేదలను,గుడిసెలు వేసుకున్న వారిని సర్వే చేసి అధికారులు నివేదికలు ఇచ్చిన టిఆర్ఎస్ నాయకులను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఎంపిక చేయడం బాధాకరమని వారన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ అమచరింత పట్టణానికి చెందిన 236 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ప్రెసిడెంట్ పంపిణీ చేశారని లబ్దిదారుల ఎంపిక పై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని వారు కలెక్టర్ కోరారు. నిజమైన లబ్దిదారులకు న్యాయం చేస్తా.మున్సిపల్ కమిషనర్,మహమ్మద్ కాజా, అమరచింత పట్టణంలో గృహలక్ష్మి పథకానికి 835 దరఖాస్తులు వచ్చాయని,మున్సిపల్ అధికారులతో పట్టణంలో సర్వే చేయించి 445 మంది లబ్దిదారులను ఎంపిక చేశామని మొదటి విడతగా 236 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రొసిడింగ్ పంపిణీ చేశామని మిగతా రెండవ విడత లో హారులైన వారిని గుర్తించి గృహలక్ష్మి పథకం ఇస్తామని మున్సిపల్ కమిషనర్ చెప్పారు.అలాగే మొదటి విడతలో హనాహరులకు గృహలక్ష్మి పథకం వస్తే వారి పేర్లను తొలగిస్తామని ఆందోళనకారులకు కమిషనర్ హామీ ఇచ్చారు అనంతరం ఆందోళన విరమించారు.



లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు

# అభివృద్ధి పనులే బిఆర్ఎస్ ప్రభుత్వాని మళ్లీ గెలిపిస్తాయి

● పల్లె అభివృద్ధే తెలంగాణ అభివృద్ధి : కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల,అక్టోబర్ 7,ప్రభాతవార్త:** వీపనగండ్ల ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామం నుంచి జాలుబాయి తండా మధ్యలో 4 కోట్ల 60 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభం చేశారు.అదేవిధంగా గ్రామ శివారులో ఉన్న మల్లెపు వాణి వాగుపై 5.13 కోట్లతో చెక్ డాం నిర్మాణానికి,వల్లభాపురం గ్రామ సమీపంలో నిర్మాణానికి ఏడు కోట్ల 74 లక్షల తో చెక్ డాం నిర్మాణానికి,బొల్లారం గ్రామ శివారులో వానికట్ట పునరుద్ధరణ సామర్థ్యం పెంపు కోసం 15 కోట్ల 4 లక్షలతో చేపట్టవలసిన పనులకు కొల్లాపూర్ ఎమ్మెల్యే శంకుస్థాపన,భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సంక్షేమ కోసం ప్రభుత్వం రైతు బంధు,దళిత బంధు,బీసీ బంధు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,కేసీఆర్ కిట్,రైతు భీమా వంటి సంక్షేమ పథకాలను పెద్దపీట వేసిందని మరోకసారి గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్,తూముకుంట ఎంపీటీసీ రాము, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,పి జె పి,డి ఈ భావన భాస్కర్,ఏ ఈ ఈ ప్రభు,లస్కర్లు,వెంకటస్వామి,తిరుపతయ్య పంచాయతీరాజ్ శాఖ డీఈ చెన్నయ్య,ఏ ఈ విద్యాసాగర్ రెడ్డి,వర్కింగ్ ఇన్స్పెక్టర్ రమణ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ మండల నాయకులు,సత్యనారాయణ రెడ్డి, కిరణ్‌గౌడ్,లోకారెడ్డి,జగన్ రెడ్డి,సాయిరాం,కరుణాకర్ రెడ్డి,ఏ టూరి, కురుమయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

-విపక్షాల ఓర్వలేని ఆరోపణల్ని తిప్పికొట్టండి

-ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్సే మళ్లీ రావాలి

-భూత్పూర్‌లో గృహలక్ష్మి పట్టాపత్రాల పంపిణీలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్



**భూత్పూర్,అక్టోబర్7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధి జరుగుతోందని,రాష్ట్ర అబివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాల ఆరోపణలు లబ్దిపొందుతున్న తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సొంత ఇంటి స్తలం ఉండి ఇల్లు కట్టుకునే ఆర్థిక స్థోమతలేని మహిళలకు గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ క్రమంలో భూత్పూర్ మండలంలో మంజూరైన 308మంది లబ్దిదారులకు శనివారం స్థానిక కేఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని అన్నారు.రైతు బంధు,రైతు బీమా,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్,గొర్రెల పంపిణీ,కేసీఆర్ కిట్స్,దళితబంధు,డబుల్ బెడ్ ఇళ్ల పంపిణీ,గృహలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని పేర్కొన్నారు.బీఆర్‌సేతర పార్టీలు రాష్ట్రాన్ని ఏడు దశాబ్దాల కాలం పాలించారని,ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ చేపట్టి అమలు చేస్తున్నారని తెలిపారు.కేసీఆర్‌లాంటి సీఎం మనకు ముఖ్యమంత్రిగా రావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్,వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి,మైనార్టీ నాయకుడు మొహ్మద్ ఆహ్మద్ తదితరులు ప్రసంగించగా ఎంపిడీఓ మున్ని ఇతర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న సీఎం కేసీఆర్

-బతుకమ్మ ఆట-పాటలతో అలరించిన చిన్నారులు..

-భూత్పూర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్





**భూత్పూర్,అక్టోబర్7,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగగా నిర్వహిస్తూ ఆడ పడుచులు, మహిళలకు బతుకమ్మ చీరల్ని ప్రతీ ఏటా శరన్నవరాత్రులకు ముందుగానే పంపిణీ చేస్తూ బతుకమ్మ పండుగను ఎంతో సాంప్రదాయంగా,గొప్ప సంబురంగా నిర్వహిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని పదోవార్డులో ఉన్న శ్రీఅంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మహిళలు,ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బతుకమ్మను తెలంగాణ జాగృతి పేరిట ప్రతీ ఏటా తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు, ఆడపడుచులు,బాలికలు,చిన్నారులు ఉల్లా సంగా పాల్గొంటూ ఆటా-పాటలతో అలరిస్తున్నారన్నారు.తొమ్మిదిరోజులు బతుకమ్మ సంబురాలు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. మహిళలు, ఆడపడుచులు, బాలికలు అందంగా తీరొక్క పువ్వుతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మల చుట్టూ కోలాటాలాడూ అందరిని అలరించారు.శనివారం సాయంత్రం శ్రీఅంజనేయస్వామి ఆలయ పరిసరం అంతా ఆడపడుచులు,చిన్నారి బాలికల నృత్యాలు,ఆట-పాటలతో పండుగలా మారింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌తో పాటు మేనేజర్ అశోక్‌రెడ్డి,ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మాజీ ఎంపిపి సుకన్య,టి మురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం యాద య్య,గడ్డం రాములు, గడ్డం ప్రేమ్,బజార్ శ్రీశైలం, బజార్ పరుశురాం,మాల వెంకటేష్,మండి వీరాస్తామి,గడ్డం శ్రీను,కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కాంగ్రెస్ భారీ ర్యాలీ

- విద్యుత్ కార్యాలయం ముట్టడి చేసిన కాంగ్రెస్ నాయకులు

**భూత్పూర్,అక్టోబర్7,ప్రభాతవార్త:** రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం ఉండదని,నిరాటంక,నిరంతర,నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇస్తామని ఎన్నికల ముందు గొప్ప ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మాట నిలుపుకోలేక పోయిందని డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్ విమర్శించారు.విద్యుత్ అంతరాయం తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం భూత్పూర్ మండల కాంగ్రెస్ చేపట్టిన విద్యుత్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలు, నాయకులనుద్దేశించి మాట్లాడారు.బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రెప్పపాటు కాలం కూడా కరెంట్ పోదని చెప్పి ప్రస్తుతం సీఎం కేసీఆర్ అప్రకటిత విద్యుత్ కోత విధిస్తున్నారని ఆరోపించారు. భూత్పూర్ పట్టణంలోని తమ పార్టీ కార్యాలయం నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు నిరసనలు తెలుపుతూ పట్టణ శివారులో ఉన్న విద్యుత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం ముందు కొంత సేపు ధర్నా నిర్వహించి ముట్టడి చేపట్టారు.అనంతరం విద్యుత్ ఏఈకి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీను,జిల్లా ఉపాధ్య క్షుడు నర్సింహ్మారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,ప్రధాన కార్య దర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు నాయకులు లక్ష్మికాంత్‌రెడ్డి, హరియానాయక్,లక్ష్మయ్య,సంజీవరెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,కొండయ్య పాల్గొన్నారు.



విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెల్పుతున్న కాంగ్రెస్ నేతలు



భూత్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్న జీఎంఆర్

## బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ధరూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి బల్గెరకు వెళ్లే బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మండల కృష్ణమోహన్‌రెడ్డి పూజచేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యేకు కాంట్రాక్టర్ శాలువాకప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప,జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీఅధ్యక్షుడు విజయ్ పద్మమ్మ, ఎంపిటిసి దౌలన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సర్వారెడ్డి, విజయ్‌కుమార్, భీమ్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,లక్ష్మి నారాయణ, జూంపల్లి భరత్‌సింహారెడ్డి, సంజీవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం..

- టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాసులు




**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్7, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ మహబూబ్‌నగర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు పార్లమెంట్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక క్లాక్‌టవర్ కూడలి వద్ద కాంతి క్రాంతి కాగడాలను ప్రదర్శించారు. దీంతో కల్లుమూసుకుపోయిన సైకో జగన్‌పై ఉన్న అక్రమ కేసులను కొనసాగించకుండా చంద్రబాబునాయుదును ఇబ్బంది పెట్టకుండా వారి ఇబ్బంది పెట్టకుండా ఆయన విడుదలను అడ్డుకోకుండా సహకరించాలని కోరారు. జగన్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలోబాలప్ప, బిచంద్రశేఖర్‌రెడ్డి, ఎండీ ఖాసీం, శ్రీహరి, చెన్నయ్య, రాజు,పెంటయ్య, గోపాల్, ఇబ్రహీం, హఫీజ్, వెంకటయ్య, బాలాజీ, నారాయణ పాల్గొన్నారు..

## డా.బీఆర్ఆర్ కళాశాలలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్7, ప్రభాతవార్త:** డా.బూర్గుల రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (బీజెడ్‌సీ) తృతీయ,ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యా ర్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సి పాల్ అప్పీయ చిన్నమ్మ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తమ వంతుగా లక్ష్య సాధనకు నిరంతరంగా కృషి చేయాలని కళాశాలకు , తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు అందరి నీ అలరించాయి. కార్యక్రమంలో వివిధశాఖల విభాగాధిపతులు డా,కేమంజుల, ఆర్ నాగరాజు, రజని, విక్రమ్ కుమార్, లత, మాధవి, పవన్, విట్టల్, జగన్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిక్షాటన

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్07 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శనివారం కల్వకుర్తి పట్టణంలో వంట కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. పెంచిన జీతం 16 నెలలుగా ఇవ్వడం లేదని, 9, 10వ తరగతులకు సంబంధించిన బిల్లులు సంవత్సరం దాటిన ఇప్పటి వరకు ప్రభుత్వానికి 10 రోజుల నుంచి నిరసన తెలియజేస్తున్నప్పటికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు. పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పిస్తూ సంవత్సరానికి2 జతల కాటన్ దుస్తులతో పాటు బేషరుతుగా ప్రభుత్వమే వడ్డీ లేని బ్యాంకుల్లో రుణాలు అందించాలన్నారు. ఉద్యోగ భద్రత, పెంచిన జీతం వెంటనే చెల్లించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, శాంతమ్మ, సీఐటీయూ జిల్లా అధ్య క్షులుఆంజనేయులు, నిర్మల,లక్ష్మి,భారతమ్మ,అన్నపూర్ణ, కమలమ్మ ఉన్నారు.

## ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

**కల్వకుర్తి, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన శిబిరంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్, మధ్యాహ్న భోజన కార్మికులకు పనికి తగిన వేతనం రూ.18వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనం లేని పనులు కూడా ఆశా వర్కర్లతో చేయిస్తున్నారని, భవిష్యత్తులో చేయమని వారు హెచ్చరించారు. బీఎల్‌ఓ విధులతో పాటు ప్రజల ఆరోగ్యా లను కాపాడేందుకు అహర్నిశలు పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్దిలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రిలే దీక్షల్లో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, శాంతమ్మ,రేణుక,రఫికసుల్తానా, సునిత, జహేదా,చంద్రమ్మ, శైలజ, మంజుల, హుస్సేనమ్మ, సరోజ, సుభద్ర, మంజుల వెంకటమ్మలు పాల్గొన్నారు.